www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024

Visakhapatnam | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

విశాఖపట్నం



మోదకొండమ్మకు సారె సమర్పణ

మాడుగులలో అమ్మవారి సారెను ఊరేగిస్తున్న భక్తులు

- వార్త 3వ పేజీలో

రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా!

గంగవరంలో ఆగని అక్రమ తవ్వకాలు

- ప్రైవేటు స్థలాల్లో స్టాక్ పాయింట్లు
- అక్కడి నుంచి లారీల్లో తరలింపు
- ప్రభుత్వం మారినా వెరవని అక్రమార్కులు
- అధికారుల అండతోనే దందా
- ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదంటున్న స్థానికులు



గంగవరంలోని లేఅవుట్ ధ్వంసం చేసి గ్రావెల్ తవ్వి తరలించిన దృశ్యం

సబ్బవరం, జూన్ 9: **మండలంలోని గంగవరం గ్రామం గ్రావెల్ అక్రమ తవ్వకాలకు అడ్డాగా మారిపోయింది. అడ్డూఅదుపూ లేకుం డా తవ్వకాలు సాగుతున్నా పట్టించుకునే వారు లేకపోవడంతో మాఫియా మరింతగా రెచ్చిపోయి జగనన్న లే-అవుట్లే లక్ష్యంగా మట్టి/గ్రావెల్‌ను తరలించే స్తున్నారు. రెండేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా రెవెన్యూ, మైనింగ్, విజిలెన్స్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసు హెచ్చరికలను పెడచెవిన పెడుతున్న అక్రమార్కులు ఫిర్యాదు చేసినవారిపై దాడులకు పాల్పడుతున్నారు. దీంతోపాటు రెవెన్యూ యంత్రాంగంపైనా దాడులకు తెగబడినా విషయం బయటకు పొక్కకుండా దాచిపెట్టారని సమాచారం.**

వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసిన జగనన్న లే-అవుట్లలో సుమారు 10, 12చోట్ల నిబంధనలకు విరుద్ధగా మట్టి/గ్రావెల్‌ను సుమారు 30 అడుగులు లోతు వరకు తవ్వి తవ్వి తరలించుకుపోతున్నారు. పరిసరాల్లో ఉన్న విద్యుత్తు లైన్లను కూడా పట్టించుకోకుండా ప్రమాదస్థాయి వరకూ గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్నారు. గంగవరానికి ఆనుకుని ఉన్న పరవాడ మండలం పెదముషిడివాడ, ఇ మ్మరిపాలెం కాలనీలో ఇదే పరిస్థితి ఉందని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు.

జగనన్న లే అవుట్ల పేరుతో గత ప్రభుత్వ హయాంలో పరిహారం కింద రైతులకు ఇచ్చిన ఆర్‌సీ ప్లాట్ల అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ చర్యలు తీసుకుంది. ఇందులో బబగంగా గ్రావెల్ తవ్వేందుకు అనుమతులు ఇచ్చారు. దీనినే అక్ర మార్కులు ఆసరాగా చేసుకుని రెచ్చిపోతున్నారు. అంతే కాదు రాష్ట్రంలో వైసీపీ ఘోరంగా ఓడిపోయి, కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్నా అక్రమార్కులు వెరవడం లేదు. గత వారం రోజులుగా యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తున్నారు. ఒక రాత్రికి సుమారు 100 నుంచి 15 డంపర్ల గ్రావెల్‌ను భారీ యంత్రాలతో ... మిగతా 2వ పేజీలో



వెదుళ్లనరవ సర్వే నంబరు 34, 103 ప్రైవేటు లే-అవుట్లలో నిల్వలు

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మెరిశారు

ఓబీసీ కేటగిరీలో విశాఖ విద్యార్థికి జాతీయ స్థాయి ప్రథమ ర్యాంకు

- ఓపెన్ కేటగిరీలో 100 లోపు ముగ్గురికి...
- 50 మంది పైగా 1000 లోపు ర్యాంకులు
- కార్పొరేట్ విద్యార్థులదే హవా



ఎం.బాలాదిత్య 1వ ర్యాంకు (ఓబీసీ) | ఎం.రిషి వర్ధన్ 14వ ర్యాంకు (ఓబీసీ) | ఎస్.జ్యోతిరాదిత్య 55వ ర్యాంకు | రెడ్డి అనిల్ 206వ ర్యాంకు | ధనుకొండ శ్రీనిధి 326వ ర్యాంకు

విశాఖపట్నం, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో ఐఐటీ, తత్సమాన విద్యా సంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలలో విశాఖ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. నగరంలో కార్పొరేట్ విద్యా సంస్థలలో చదివిన విద్యార్థులే ఎక్కువగా ర్యాంకులుసాధించారు. ఓబీసీ కేటగిరీలో జాతీయస్థాయిలో మచ్చా బాలాదిత్య ప్రథమర్యాంకు (ఓపెన్ కేటగిరీలో 11వ ర్యాంకు) సాధించాడు. ఓబీసీ కేటగిరీలో మజ్జి రిషీవర్ధన్ నాలుగో ర్యాంకు (ఓపెన్ కేటగిరీలో 59వ ర్యాంకు), ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో ఎలమంచిలి హర్షవర్ధన్ 14వ ర్యాంకు (జనరల్ కేటగిరీలో 170వ ర్యాంకు) సాధించారు. ఓపెన్ కేటగిరీలో ఎస్.జ్యోతిరాదిత్య 55వ ర్యాంకు, సీహెచ్.చక్రధర్ 112, ఎం.సాయి శివ లోచన 165, రెడ్డి అనిల్ 185, ఐ.రాజేష్ 206, ఎం.మణికంఠ పృథ్వీ 235, ధనుకొండ శ్రీనిధి 326, ఎస్.సాత్విక్ 399 ర్యాంకు సాధించారు. ఎస్సీ కేటగిరీలో డి.రేవతి ఈశ్వర్ 37, కె.సమన్వదీప్ 81, ఓబీసీ పీడబ్ల్యుడీ పి.లక్ష్మీనరసింహనాయుడు జాతీయస్థాయిలో ఐదో ర్యాంకు సాధించారు. నగరంలో పలు కార్పొరేట్ కళాశాలల్లో చదువుకుంటున్న ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి ఓపెన్ కేటగిరీలో, 500 లోపు ఎనిమిది మంది, మొత్తంగా 1000లోపు 50 మంది వరకు ర్యాంకులు సాధించారు. అందిన వివరాల మేరకు ఐఐటీ/ తత్సమాన విద్యాసంస్థల్లో సుమారు 500మందికిపైగా సీట్లు పొందే స్థాయిలో ర్యాంకులు సాధించారు.

రైళ్లు రావు.. వెతలు తీరవు!

కొనసాగుతున్న ట్రైన్‌ల రద్దు

సాధారణ ప్రయాణికులకు అవస్థలు

అనకాపల్లి టౌన్, జూన్ 9: **సామాన్య, మధ్యతరగతి ప్రజల రైలు ప్రయాణం దుర్భరంగా మారుతోంది. నెలలు తరబడి ప్యాసింజర్లు, ఇతర అందుబాటులోని రైళ్లు రద్దుకావడంతో ప్రయాణానికి గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెల కొంది. సాధారణ ప్రయాణికులు విరివిగా రాకపోకలు సాగించే పలు రైళ్లు రద్దు కావడంతో అవస్థలు ఎదురవుతున్నాయి. పండగ సమయాల్లో ఈ రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చినా మళ్లీ పూర్వస్థితి ఎదురవడంతో మరిన్ని వెతలు తప్పడం లేదు.**

జిల్లా కేంద్రమైన అనకాపల్లి రైల్వేస్టేషన్ నుంచి ఇటు విశాఖ, అటు విజయవాడ వైపు రాకపోకలు సాగించే వేలాదిమంది ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడి రైల్వేస్టేషన్ నుంచి నియోజకవర్గ వాసులే కాకుండా చోడవరం, మాడుగుల, పెందుర్తి, పాడేరు నియోజకవర్గాల నుంచి ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వీరికి అందుబాటులో ఉండే రైళ్లు రద్దు జాబితాలో చేరడంతో ఇతర ప్రాంతాల నుంచి కిక్కిరిసి వచ్చే రైళ్లల్లో ... మిగతా 2వ పేజీలో



అనకాపల్లి రెండో నంబరు ప్లాట్‌ఫాంపై ప్రయాణికులు

గండి బాబ్జీకి అభినందనలు



గండి బాబ్జీకి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నేతలు

సబ్బవరం, జూన్ 9 : టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు గండి బాబ్జీని గొర్లివానిపాలెం టీడీపీ నేతలు ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. పెందుర్తితో పాటు విశాఖ జిల్లాలో అభ్యర్థుల గెలుపునకు కృషి చేశారని అభినందించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ.. టీడీపీ శ్రేణులు ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. పార్టీ కార్యకర్తలకు, నేతలకు గండి బాబ్జీ కృతజ్ఞతలు తెలిపారు. బాబ్జీని కలిసిన వారిలో సబ్బవరం ఎంపీటీసీ-4 గొర్లి కృష్ణచైతన్య, గొర్లి స్వామినాయుడు, చిట్టిబోయిన రాజేష్ తదితరులు ఉన్నారు.

'ప్రగడ'కు పలువురు అభినందనలు



ప్రగడ నాగేశ్వరరావును అభినందిస్తున్న టీడీపీ నాయకులు

అచ్యుతాపురం రూరల్, జూన్ 9 : ఎలమంచిలి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సుందరపు విజయకుమార్ విజయానికి అండగా నిలిచిన ప్రగడ నాగేశ్వరరావును ఆదివారం పలువురు ప్రశంసించారు. అచ్యుతాపురంలోని తన నివాసం వద్ద నియోజకవర్గ టీడీపీ నాయకులు పలువురు హాజరై గజమాలలు, శాలువలు, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. సెజ్ పునరావాస కాలనీ దిబ్బపాలెంకు చెందిన టీడీపీ నేత రాజాన విజయ కుమార్ నాయకుల సమక్షంలో ప్రగడకు అభినందనలు తెలిపారు.

టీడీపీకి అండగా మత్స్యకారులు



రాజయ్యపేట టీడీపీ మత్స్యకార నేతలను సత్కరిస్తున్న దృశ్యం

నక్కపల్లి, జూన్ 9: నియోజకవర్గంలో వున్న మత్స్యకారులంతా ఈ ఎన్నికల్లో కూటమికి అండగా నిలిచి తమ అభిమానాన్ని చాటుకున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ అన్నారు. మండలం రాజయ్యపేట మత్స్యకార గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆదివారం వెంకటేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మత్స్యకార నాయకులు పిక్కి గంగరాజు, పిక్కి సత్తియ్యను సత్కరించారు. చెప్పినట్టుగానే రాజయ్యపేట గ్రామం నుంచి 1,894 ఓట్ల మెజారిటీని అనితకు తీసుకువచ్చారంటూ ఆ గ్రామ టీడీపీ, జనసైనికులను అభినందించారు. ఎమ్మెల్యే అనిత కూడా మత్స్యకార సమస్యల పరిష్కారానికి సిద్ధంగా వున్నారని చెప్పారు. అనంతరం వెంకటేశ్‌ను రాజయ్యపేట టీడీపీ మత్స్యకార నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మడదా రాంబాబు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువలా బాబూరావు వివాహ స్వర్ణోత్సవం



50వ వివాహ వేడుకల్లో పెళ్లి పీటలపై బాబూరావు దంపతులు

సబ్బవరం, జూన్ 9 : తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు, భరణికాన సాయినాధరావు (బాబూరావు), మంగవేణి ఆదర్శ దంపతుల వివాహ స్వర్ణోత్సవం ఆదివారం స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కనుల పండువలా జరిగింది. సాయినాధరావు దంపతులకు ఎమ్మెల్యేలు చింతకాయల అయ్యన్నపాత్రుడు, పంచకర్ల రమేశ్‌బాబు, బండారు సత్యనారాయణమూర్తి, ఎమ్మెల్సీలు పల్ల శ్రీనివాసరావు, వంశీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, యాదవ సంఘాల నేతలు, పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

సబ్బవరం, జూన్ 9 : తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో వచ్చే జూలై 7న జరగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు జి.స్మార్ట్‌కుమార్ పిలుపునిచ్చారు. పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఇందుగుబిల్లి గోపీ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మగౌరవ కవాతు జరుగుతుందన్నారు. మాదిగల చిరకాల వాంఛ, మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ఫలాలు త్వరలోనే అందుకోనున్నామన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దువ్వ దుర్గాలు, నీటిపల్లి ముత్యాలరావు, కొమ్ము కోటి, బొర్రా జయరాజు, మారడబుడి కోటి, పరదేశి, మారాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న గొంతిన శ్రీనివాసరావు తదితరులు

కశింకోట, జూన్ 9 : ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్‌లను తెలుగురైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, టీడీపీ జిల్లా నాయకుడు ఉగ్గిన రమణమూర్తి ఆదివారం పంపిణీ చేశారు. అఖిలగాండ్ల తెలికుల సంఘం అధ్యక్షుడు దూది వీర్రాజు తన సొంత నిధులతో కొనుగోలు చేసిన పుస్తకాలు, బ్యాగులు, జామెంట్రీ బాక్సులను వారు 55 మంది విద్యార్థులకు అందజేశారు. అనంతరం గొంతిన శ్రీనివాసరావును కూటమి కార్యకర్తలు శాలువాతో సత్కరించి తెలుగుదేశం, జనసేన పార్టీ అధినేతల చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు కలగా సోమేశ్వరరావు, కలగా శ్రీనివాస్, ఊడి అప్పారావు, బత్తిన కామేష్, తాడి గోపి తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనలో దేశం సుభిక్షం : పీలా



నెహ్రూచౌక్‌లో మిఠాయిలు తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద



కశింకోటలో సంబరాలు జరుపుతున్న కూటమినేతలు

తుమ్మపాల, జూన్ 9: మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. నరేంద్రమోదీ మూడోసారి భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం పట్టణంలోని నెహ్రూచౌక్‌లో కూటమి నాయకులు చేపట్టిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. కూటమి నాయకులతో కలిసి నరేంద్రమోదీ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఎల్ఈడీ స్క్రీన్ పై తిలకించారు. అనంతరం నాయకులకు మిఠాయిలను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కశింకోటలో.. ఉత్తరాంధ్ర టైగర్ కింజరాపు రామ్మోహన్‌నాయుడు కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల కశింకోటలో బీజేపీ నేతలు సంబరాలు చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని ప్రధానమంత్రి మోదీ జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ తిరుచూరు నాగేశ్వరి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు వేగి గోపీకృష్ణ, ఎంఎం నాయుడు, సిప్పి అప్పారావు, సిదిరెడ్డి శ్రీనివాసరావు, దాసరి బాబు, నడిపల్లి సన్యాసిరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు వేశారు.. కాలువలు మరిచారు..

▸▸ ఏళ్ల తరబడి రోడ్లపైనే వాడుక నీరు ▸▸ వైసీపీ హయాంలో అభివృద్ధి నోచుకోలేదని చింతలపాలెం గ్రామస్థుల ఆగ్రహం



కాలువలు లేక రోడ్డుపై నిల్వ ఉన్న మురుగునీరు



చెత్తతో పేరుకుపోయిన మురుగునీటి కాలువ

కశింకోట, జూన్ 9 : మండలంలోని చింతలపాలెం పంచాయతీలో రోడ్లు నిర్మించి.. ఇరువైపులా కాలువల నిర్మాణం చేపట్టడం మరిచారు. ఫలితంగా నివాసగృహాల్లో వాడుక నీరు అంతా రోడ్లపైనే నిలిచిపోతున్నది. వైసీపీ ఐదేళ్ల పాలనలో గ్రామంలో కనీస అవసరమైన కాలువలు నిర్మించలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ పంచాయతీలో 600 నివాస గృహాలు ఉన్నాయి. వీటిలో అధిక శాతం వ్యవసాయం, రోజుకూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజంతా కష్టపడి ఇంటికి వచ్చి సేద తీరుదామనుకుంటే దోమ దాడికి గురి కావాల్సి వస్తుందని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నిలిచిన వాడుక నీటి నుంచి దుర్గంధం వస్తుండడంతో రాకపోకలు సాగించే గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ నాచు పట్టడంతో పలువురు జారిపోయి గాయాలపాలవుతున్నారు.

ఈ విషయమై పలుమార్లు ప్రజాప్రతినిధులకు, పంచాయతీ అధికారులకు ఫిర్యాదుల చేసినా ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి గ్రామంలో కాలువలు, డ్రైనేజీలు నిర్మించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థినుల ఆత్మీయ కలయిక

ఎలమంచిలి, జూన్ 9 : తామంతా విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థినులంతా ఆదివారం కలుసుకున్నారు. ఎలమంచిలి తులసీనగర్‌లోని బాలికల జడ్పీ హైస్కూల్‌లో 1993-94 సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థినులంతా కలిసి తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయినిలతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయిలను పూర్వవిద్యార్థినులు సత్కరించారు. వల్లూరి శారద, అంజూరి కనకల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తమకు చదువు చెప్పిన స్కూల్‌కు ఫ్యాన్‌లను వితరణగా అందజేశారు. స్కూలు అభివృద్ధిలో పాలు పంచుకుంటామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హారిణ, సుభాషిణి, గీతా మాధురి, సుబ్బలక్ష్మి, సునీత, స్మిత పట్నాయక్, గీత తదితరులు పాల్గొన్నారు.



చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకుంటున్న పూర్వ విద్యార్థినులు

నిరుపయోగంగా బస్ షెల్టర్

పరవాడ, జూన్ 9 : స్థానిక మండల పరిషత్ జంక్షన్‌లోని బస్ షెల్టర్ నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఏడేళ్ల క్రితం మైలాన్ ఫార్మా యాజమాన్యం రూ.3 లక్షలతో బస్ షెల్టర్‌ను నిర్మించింది. ప్రయాణికుల తాకిడి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ముందు చూపు లేకుండా షెల్టర్‌ను ఏర్పాటు చేసింది. తొలినాళ్లలో కొంతమంది ప్రయాణికులు బస్సుల రాక కోసం షెల్టర్ వద్దే నిలబడేవారు. క్రమేపీ ఆ పరిస్థితి కనుమరుగైంది. పెదగంట్యాడ మండలం హిందూజా పవర్‌ప్లాంట్‌కు బొగ్గు లోడుతో వెళ్లే లారీలు అన్ని మండల పరిషత్ జంక్షన్ గుండా రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో బొగ్గు దూళి అంతా బస్ షెల్టర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో చుట్టుముట్టడంతో ప్రస్తుతం ఆ ప్రాంతమంతా నల్లగా తయారైంది. దీనికితోడు షెల్టర్ ఎదుట తుప్పలు ఏపుగా పెరిగాయి. షెల్టర్‌లో కూర్చులేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి బస్ షెల్టర్‌ను పరిశుభ్రంగా తయారు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



తుప్పల మధ్య ఉన్న బస్ షెల్టర్

మోదకొండమ్మ జాతరకు చురుగ్గా ఏర్పాట్లు

మాడుగుల, జూన్ 9 : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత మాడుగుల మోదకొండమ్మ జాతరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈనెల 18వ తేదీన ఈ వేడుక జరగనుంది. ఇందులో భాగంగా పట్టణంలోని బస్టాండ్‌తో పాటు శతకం పట్టు, అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గం, చోడవరం వెళ్లే రోడ్డు వైపుగా విద్యుద్దీపాలంకరణ పనులు చేపడుతున్నారు. భారీ ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పలు వీధుల్లో పందిరి లైటింగ్‌కు సన్నాహాలు చేస్తుండడంతో సందడి వాతావరణం నెలకొంది. ఇదిలావుంటే, మోదకొండమ్మకు మాడుగులలోని జగ్గన్నచావడి, జాగని వీధికి చెందిన రెండు ప్రాంతాల భక్తులు ఆదివారం సారెను సమర్పించారు.



పట్టణంలో అమ్మవారి భారీ విద్యుత్ కటౌట్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఉద్దండపురంలో వినాయక ఆలయ వార్షికోత్సవం

నక్కపల్లి, జూన్ 9: మండలంలోని ఉద్దండపురంలో సిద్ధి వినాయక ఆలయ తృతీయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం, అనంతరం లక్ష్మీగణపతి హోమం చేశారు. గ్రామ పెద్దలు, పలు పార్టీలకు చెందిన మండల నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

రైళ్లు రావు... వెతలు తీరవు!

... 1వ పేజీ తరువాయి

ప్రయాణం కష్టంగా మారుతోందని వాపోతున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడలో పనులు నిర్వహిస్తుండడంతో, రైళ్ల రద్దు అనివార్యమవుతోందని అధికారులు చెబుతున్నా ఈ పనులు నెలలుగా కొనసాగుతుండడంతో రైలు ప్రయాణం దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ప్రయాణికులకు అందుబాటులో ఉండే గుంటూరు-విశాఖపట్నం, గుంటూరు-రాయగడ- గుంటూరు-రాయగడ, మచిలీపట్నం-విశాఖ-మచిలీపట్నం, రాజమహేంద్రవరం-విశాఖ-రాజమహేంద్రవరం, కాకినాడ పోర్టు- విశాఖ-కాకినాడ పోర్టు రైళ్లు సుమారు ఆరు నెలలుగా రద్దయ్యాయి.

పండగ సమయాల్లోనే పట్టాలపైకి

ఈ రైళ్లు సంక్రాంతి పండగ సందర్భంగా కొద్దిరోజులు ఆ తరువాత ఫిబ్రవరిలో రెండు, మూడు దఫాలు అందుబాటులోకి తీసుకువచ్చినా ఆ తరువాత రైల్వేశాఖ మళ్లీ రద్దు చేసింది. ఉదయం వేళ విశాఖ పరిసర ప్రాంతాలకు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే అన్నవరం వరకు ఎక్కువగా వెళ్తుంటారు. ఒడిశా రాష్ట్రం రాయగడ మజ్జిగౌరమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లాలంటే గుంటూరు-రాయగడ రైలు ఒక్కటే సాధారణ ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు రద్దు జాబితాలో చేరడంతో అధిక టికెట్ చెల్లించి సూపర్‌ఫాస్ట్ రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే విజయవాడ వైపు చాలా మంది రాకపోకలు సాగిస్తుంటారు.

వీరికి ఉదయం ఎనిమిది గంటలకు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉండేది. మధ్యాహ్నం వేళ ఇదే రైలు అనకాపల్లి వచ్చేది. ఇది కూడా రద్దు కావడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు నిరీక్షణ తప్పడం లేదు. సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో ప్రయాణానికి సిద్ధపడినా, అవి అనకాపల్లికి వచ్చేసరికి కిటకిటలాడుతుండడంతో ఎక్కలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. అధికారులు స్పందించి రైళ్లను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై స్టేషన్ సూపరింటెండెంట్ సచ్చి నివాస్ వద్ద ప్రస్తావించగా విజయవాడ వద్ద భద్రతా పనుల కారణంగా రైళ్లు తాత్కాలికంగా రద్దయ్యాయని, పునరుద్ధరణపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా!

... 1వ పేజీ తరువాయి

తవ్వి తరించుకు పోతున్నారని గ్రామసులు చెబుతున్నారు. డంపర్ గ్రావెల్ సుమారు రూ.7 వేల వరకూ విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం.

అక్రమాల్లో ఆరితేరారు

గంగవరంలో కొంతమందికి గ్రావెల్/మట్టి తవ్వకాలే ప్రధాన వ్యాపకంగా మారిదని సమాచారం. వీరెవరనేది అధికారులకు తెలిసినా తెలియనట్టు నటిస్తున్నారని గంగవరం వాసులు చెబుతున్నారు. గ్రావెల్ స్టాక్ పాయింట్లను గుర్తించి దాడులు చేయాల్సిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టించుకోవడం లేదు. పైగా ఎవరైనా ఫిర్యాదు చేసినా అలాంటి స్టాక్‌పాయింట్లు లేవని బుకాయిస్తున్నారు. ఇక మైనింగ్‌శాఖ అధికారులు ఇటువైపు రావడం లేదు. పైగా సమాచారం ఇస్తే తమపైనే నిందలు వేస్తున్నారని కొంతమంది స్థానికులు తెలిపారు. ప్రభుత్వం మారినా అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదని, దీనికి అధికారుల సహకారమే కారణమని విమర్శిస్తున్నారు.

పలు చోట్ల స్టాక్ పాయింట్లు

అక్రమార్కులు రాత్రివేళ్లలో తవ్విన గ్రావెల్/మట్టిని గంగవరం, వెదుళ్లనరవ, దువ్వాడ పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల నిలువ చేసి పగటి పూట డిమాండ్ మేరకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కుల బరితెగింపు వెనుక అధికారుల హస్తం ఉండడంతోనే దర్జాగా తరలింపు జరుగుతోందని చెబుతున్నారు.

ప్రమాదభరితంగా క్వారీలు

లే-అవుట్లలో గ్రావెల్‌ను ఇష్టానుసారం తవ్వేస్తుండడంతో అవి ప్రమాదభరితంగా తయారయ్యాయి. 20 నుంచి 30 అడుగుల లోతున గోతులు తవ్వేయడంతో చెరువుల్లా మారాయి. వర్షాకాలంలో అవి నీటితో నిండితే ప్రమాదాలు సంభవిస్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గంటాను కలిసిన దొరస్వామి



గంటాను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న దొరస్వామి

అచ్యుతాపురం రూరల్, జూన్ 9 : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆదివారం బ్రాండిక్స్ ఇండియా ప్రతినిధి దొరస్వామి కలిసి అభినందించారు. విశాఖలోని గంటా నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, శాలువతో సత్కరించారు. ఆయన సాధించిన విజయానికి అభినందనలు తెలిపి, బ్రాండిక్స్‌లో ఆధ్వర్యంలో జరుగుతున్న పలు కార్యక్రమాలను ఆయనకు వివరించారు.

వైభవంగా నూకాంబిక అమ్మవారి పండుగ

▸▸ దర్శించుకున్న పలువురు నేతలు



నూకాంబిక అమ్మవారిని దర్శించుకుంటున్న దాడి రత్నాకర్

కొత్తూరు, జూన్ 9 : మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో నూకాంబిక అమ్మవారి పండుగ ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ తదితరులు దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'నేటి తరానికి సంస్కృతి తెలియాలి'

పరవాడ, జూన్ 9 : హిందూ సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాలని సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారక్ వెన్నెల అప్పలనాయుడు పిలుపునిచ్చారు. పరవాడ సినిమాహాల్ జంక్షన్ వద్ద పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమరసత సేవా ఫౌండేషన్ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు గ్రామాల్లో ఇంటింటా ధర్మప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాలకు సంబంధించి కరపత్రాలను ఆయన ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పైలా శ్రీను, మోటూరి హరిబాబు, నాగిరెడ్డి సూర్యనారాయణ, వి. భాస్కర్, జె.గంగరాజు, వి.సన్యాసిరావు, పి.అప్పలనాయుడు, ఎం.దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పరవాడ, జూన్ 9 : స్థానిక సబ్ స్టేషన్ పరిధిలోని 220 కేవీ టవర్ లైన్ నిర్వహణ పనుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గొర్లివానిపాలెం, పోర్టుకో కాలనీ, జాజులవానిపాలెం, పవర్ సిటీ, దేశపాత్రునిపాలెం గ్రామాల్లో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామన్నారు. ఈ విషయాన్ని ఆయా గ్రామాల ప్రజలు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా మర్రిపాలెంలో నూకాంబిక పండగ

▸▸ అమ్మవారిని దర్శించిన టీడీపీ నేతలు



నూకాంబికని దర్శించిన ప్రగడ నాగేశ్వరరావు, రంగనాయకులు

రాంబిల్లి, జూన్ 9 : మండలంలోని మర్రిపాలెంలో నూకాంబిక అమ్మవారి పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని స్థానికులే కాకుండా సమీప గ్రామాల ప్రజలు దర్శించుకొని, పూజలు చేశారు. టీడీపీ ఎలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సుందరపు విజయకుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు ఆ పార్టీ నేతలతో కలిసి అమ్మవారిని దర్శించారు.

ఆదర్శ పాఠశాలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

అచ్యుతాపురం రూరల్, జూన్ 9 : మండలంలోని తిమ్మరాజుపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయుడు మారిశెట్టి వెంకట అప్పారావు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన గుదే జ్యోతిక అపర్ణ, అలమండ చరణ్, పప్పు భవిత మునగపాక మండలం పాటిపల్లి ఆదర్శ పాఠశాలకు ఎంపికైనట్టు తెలిపారు. ఎంపికైన వీరిని ఉపాధ్యాయులు వై.అరుణ కుమారి, గ్రామ పెద్దలు శరగడం భాగ్యలక్ష్మి, శివబాపునాయుడు, ఆడారి అనంతరావు తదితరులు అభినందించారు.

పోలిమేరమ్మకు మొక్కు తీర్చిన జనసైనికులు



పోలిమేరమ్మకు 101 కొబ్బరికాయలు కొడుతున్న జనసైనికులు

ఎలమంచిలి, జూన్ 9 : ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యేగా సుందరపు విజయకుమార్ విజయం సాధించడంతో శనివారం ఎర్రవరం పోలిమేరమ్మ అమ్మవారి ఆలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టి జనసైనికులు తమ మొక్కును తీర్చుకున్నారు. సుందరపు విజయం సాధించడంతో పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, కొఠారు శ్రీను, సంజీవ్, ఉదయ్ తదితరులంతా కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 కొబ్బరికాయలను కొట్టి అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

సుందరపును కలిసిన తెలుగు యువత నేత

రాంబిల్లి, జూన్ 9 : సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుందరపు విజయకుమార్‌ను అచ్యుతాపురంలోని ఆయన నివాసంలో ఆదివారం తెలుగుయువత మండల అధ్యక్షుడు ఎరుపల్లి అజయ్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోను, ఎలమంచిలి నియోజకవర్గంలోను కూటమి విజయ ఢంకా మోగించడం ఆనందంగా ఉందని అజయ్ అన్నారు. కూటమి విజయం సాధించేందుకు కష్టపడిన ప్రతి నాయకుడు, కార్యకర్తలకు ఎమ్మెల్యే విజయకుమార్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

మోదకొండమ్మ జాతరకు చురుగ్గా ఏర్పాట్లు

▸▸ మాడుగులలో భారీ ఎత్తున విద్యుద్దీపాలంకరణ పనులు



పట్టణంలో అమ్మవారి భారీ విద్యుత్ కటౌట్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మాడుగుల, జూన్ 9 : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత మాడుగుల మోదకొండమ్మ జాతరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈనెల 18వ తేదీన ఈ వేడుక జరగనుంది. ఇందులో భాగంగా పట్టణంలోని బస్టాండ్‌తో పాటు శతకం పట్టు, అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గం, చోడవరం వెళ్లే రోడ్డు వైపుగా విద్యుద్దీపాలంకరణ పనులు చేపడుతున్నారు. భారీ ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పలు వీధుల్లో పందిరి లైటింగ్‌కు సన్నాహాలు చేస్తుండడంతో సందడి వాతావరణం నెలకొంది. ఇదిలావుంటే, మోదకొండమ్మకు మాడుగులలోని జగ్గన్నచావడి, జాగని వీధికి చెందిన రెండు ప్రాంతాల భక్తులు ఆదివారం సారెను సమర్పించారు.

పైప్‌లైన్ల లీకేజీతో తాగునీరు వృథా

మూడు గ్రామాల్లో పూర్తిస్థాయిలో నీరు అందక ఇబ్బందులు



కొండగోకిరి వద్ద పైప్‌లైన్ లీకేజీ వల్ల వృథాగా ఉన్న తాగునీరు



నాగాపురంలో నెలరోజులుగా మూలకు చేరిన చేతిబోరు

కృష్ణాదేవిపేట, జూన్ 9 : గొలుగొండ మండలంలోని పలుచోట్ల పైప్‌లైన్ల లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా పోతోంది. దీంతో ఏఎల్‌పురం, పాత కృష్ణాదేవిపేట, కొంగసింగి ప్రజలు పూర్తిస్థాయిలో నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లింగంపేట భారీ మంచినీటి ప్రాజెక్టు నుంచి కృష్ణాదేవిపేట పరిసర ప్రాంతాలకు ఏర్పాటు చేసే పైప్‌లైన్లు కొండగోకిరి వద్ద లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో తాగునీరు వృథాగా రైతుల పొలాల్లోకి వెళుతోంది. చాలా రోజులుగా ఈ సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇదిలావుంటే, సీహెచ్.నాగాపురం గ్రామంలోని రామాలయం వద్ద నెలరోజులుగా చేతిబోరు పాడై మూలకు చేరింది. దీనికి మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు గ్రామస్తులు అధికారులను కోరినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. వేసవిలో చాలా అవస్థలు పడ్డామని అక్కడి మహిళలు తెలిపారు. ఉన్నతాధికారులు ఇటువంటి సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా!



గంగవరంలోని లేఅవుట్ ధ్వంసం చేసి గ్రావెల్ తరలించుకుపోతున్న దృశ్యం

... 1వ పేజీ తరువాయి

తవ్వి తరించుకు పోతున్నారని గ్రామసులు చెబుతున్నారు. డంపర్ గ్రావెల్ సుమారు రూ.7 వేల వరకూ విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం.

అక్రమాల్లో ఆరితేరారు

గంగవరంలో కొంతమందికి గ్రావెల్/మట్టి తవ్వకాలే ప్రధాన వ్యాపకంగా మారిదని సమాచారం. వీరెవరనేది అధికారులకు తెలిసినా తెలియనట్టు నటిస్తున్నారని గంగవరం వాసులు చెబుతున్నారు. గ్రావెల్ స్టాక్ పాయింట్లను గుర్తించి దాడులు చేయాల్సిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టించుకోవడం లేదు. పైగా ఎవరైనా ఫిర్యాదు చేసినా అలాంటి స్టాక్‌పాయింట్లు లేవని బుకాయిస్తున్నారు. ఇక మైనింగ్‌శాఖ అధికారులు ఇటువైపు రావడం లేదు. పైగా సమాచారం ఇస్తే తమపైనే నిందలు వేస్తున్నారని కొంతమంది స్థానికులు తెలిపారు. ప్రభుత్వం మారినా అక్రమార్కుల ఆగడాలు ఆగడం లేదని, దీనికి అధికారుల సహకారమే కారణమని విమర్శిస్తున్నారు.

పలు చోట్ల స్టాక్ పాయింట్లు

అక్రమార్కులు రాత్రివేళ్లలో తవ్విన గ్రావెల్/మట్టిని గంగవరం, వెదుళ్లనరవ, దువ్వాడ పరిసర ప్రాంతాల్లో పలు చోట్ల నిలువ చేసి పగటి పూట డిమాండ్ మేరకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కుల బరితెగింపు వెనుక అధికారుల హస్తం ఉండడంతోనే దర్జాగా తరలింపు జరుగుతోందని చెబుతున్నారు.

ప్రమాదభరితంగా క్వారీలు

లే-అవుట్లలో గ్రావెల్‌ను ఇష్టానుసారం తవ్వేస్తుండడంతో అవి ప్రమాదభరితంగా తయారయ్యాయి. 20 నుంచి 30 అడుగుల లోతున గోతులు తవ్వేయడంతో చెరువుల్లా మారాయి. వర్షాకాలంలో అవి నీటితో నిండితే ప్రమాదాలు సంభవిస్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రైళ్లు రావు... వెతలు తీరవు!

... 1వ పేజీ తరువాయి

ప్రయాణం కష్టంగా మారుతోందని వాపోతున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా విజయవాడలో పనులు నిర్వహిస్తుండడంతో, రైళ్ల రద్దు అనివార్యమవుతోందని అధికారులు చెబుతున్నా ఈ పనులు నెలలుగా కొనసాగుతుండడంతో రైలు ప్రయాణం దూరమయ్యే పరిస్థితి నెలకొంది. ప్రయాణికులకు అందుబాటులో ఉండే గుంటూరు-విశాఖపట్నం, గుంటూరు-రాయగడ- గుంటూరు-రాయగడ, మచిలీపట్నం-విశాఖ-మచిలీపట్నం, రాజమహేంద్రవరం-విశాఖ-రాజమహేంద్రవరం, కాకినాడ పోర్టు- విశాఖ- కాకినాడ పోర్టు రైళ్లు సుమారు ఆరు నెలలుగా రద్దయ్యాయి.

పండగ సమయాల్లోనే పట్టాలపైకి

ఈ రైళ్లు సంక్రాంతి పండగ సందర్భంగా కొద్దిరోజులు ఆ తరువాత ఫిబ్రవరిలో రెండు, మూడు దఫాలు అందుబాటులోకి తీసుకువచ్చినా ఆ తరువాత రైల్వేశాఖ మళ్లీ రద్దు చేసింది. ఉదయం వేళ విశాఖ పరిసర ప్రాంతాలకు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే అన్నవరం వరకు ఎక్కువగా వెళ్తుంటారు. ఒడిశా రాష్ట్రం రాయగడ మజ్జిగౌరమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లాలంటే గుంటూరు-రాయగడ రైలు ఒక్కటే సాధారణ ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ఈ రైలు రద్దు జాబితాలో చేరడంతో అధిక టికెట్ చెల్లించి సూపర్‌ఫాస్ట్ రైళ్లు, ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే విజయవాడ వైపు చాలా మంది రాకపోకలు సాగిస్తుంటారు. వీరికి ఉదయం ఎనిమిది గంటలకు సింహాద్రి ఎక్స్‌ప్రెస్ అందుబాటులో ఉండేది. మధ్యాహ్నం వేళ ఇదే రైలు అనకాపల్లి వచ్చేది. ఇది కూడా రద్దు కావడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులకు నిరీక్షణ తప్పడం లేదు. సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో ప్రయాణానికి సిద్ధపడినా, అవి అనకాపల్లికి వచ్చేసరికి కిటకిటలాడుతుండడంతో ఎక్కలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. అధికారులు స్పందించి రైళ్లను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై స్టేషన్ సూపరింటెండెంట్ సచ్చి నివాస్ వద్ద ప్రస్తావించగా విజయవాడ వద్ద భద్రతా పనుల కారణంగా రైళ్లు తాత్కాలికంగా రద్దయ్యాయని, పునరుద్ధరణపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

▸▸ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయంతో పలు గ్రామాల్లో వేడుకలు ▸▸ అమ్మవార్ల ఆలయాల్లో మొక్కులు చెల్లింపు ▸▸ విజేతలకు పుష్పగుచ్ఛాలతో అభినందనలు



పోలవరం తలుపులమ్మ ఆలయంలో అయ్యన్న సతీమణి పద్మావతి పూజలు



చీడికాడ : బి.సింగవరంలో పూజలు అందుకుకున్న చెల్లమ్మ పేరంటాలు



నర్సీపట్నంలోని బలిఘట్టంలో టీడీపీ శ్రేణుల సంబరాలు



అయ్యన్నపాత్రుడికి పుష్పగుచ్ఛం అందిస్తున్న చీడికాడ మండల నేతలు



చోడవరంలో కేఎస్ఎన్ఎస్ రాజును అభినందిస్తున్న రోలుగుంట నాయకులు

నర్సీపట్నం, జూన్ 9 : సార్వత్రిక ఎన్నికల్లో నర్సీపట్నం అసెంబ్లీ స్థానాన్ని టీడీపీ అభ్యర్థి అయ్యన్నపాత్రుడు కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని బలిఘట్టంలో కార్యకర్తలు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మరిడితల్లి, నల్లమారమ్మ, నూకాలతల్లి, తలుపులమ్మ, గంగాలమ్మతల్లి ఆలయాలతో పాటు రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపి మొక్కులు చెల్లించుకున్నారు.

గొలుగొండ : ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంతో మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు గ్రామ దేవతలకు సంబరాలు జరుపుకున్నారు. చీడిగుమ్మల పంచాయతీ పోలవరం, గుండుపాల పంచాయతీ కొత్తూరు గ్రామాల్లో తలుపులమ్మ ఆలయాల వద్ద నాయకులు, కార్యకర్తలు పసుపు కుంకుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు సతీమణి, మునిసిపల్ కౌన్సిలర్ పద్మావతి, చీడిగుమ్మల మాజీ ఎంపీటీసీ భీమిరెడ్డి సత్యనారాయణ, నాయకులు కె.రవివర్మ, కామిరెడ్డి గోవింద, సత్తిబాబు, భీమిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట : చోడవరం ఎమ్మెల్యేగా గెలుపొందిన కేఎస్ఎన్ఎస్ రాజును మండలంలోని టీడీపీ నాయకులు ఆదివారం కలిసి అభినందనలు తెలిపారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంచాడ చంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జి సుర్ల బాబులునాయుడు, కొవ్వూరు మాజీ సర్పంచ్ కోలిపల్లి ఈశ్వరరావు, పిట్ల బుల్లిబాబు తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేసి సత్కరించారు.

చీడికాడ : ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంపై ఆయా పార్టీల నాయకులు మండలంలో సంబరాలు జరుపుకున్నారు. బి.సింగవరం వాసులు చెల్లమ్మ పేరంటాల ఆలయంలో పూజలు నిర్వహించారు. టీడీపీ నాయకులు శరగడం శివ, రవి, దాడి చల్లంనాయుడు, రాము, రాపేటి తరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇదిలావుంటే, నర్సీపట్నం ఎమ్మెల్యేగా గెలుపొందిన అయ్యన్నపాత్రుడిని చీడికాడ మండల మాజీ ఎంపీపీ కుచ్చు కళావతి, టీడీపీ మండల అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు తదితరులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కేజేపురం జంక్షన్‌లో వెంకన్న కల్యాణోత్సవాలు



పెళ్లిరాట వేస్తున్న వ్యవస్థాపక ధర్మకర్త రామకొండలరావు

మాడుగుల రూరల్, జూన్ 9 : కేజేపురం జంక్షన్‌లో కొలువుదీరిన కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో కల్యాణోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తొలిరోజు స్వామివారికి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రాపేటి రామకొండలరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి రాటను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ వరకు ఈ వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతిరోజూ స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ రాటోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

తురువోలు పాఠశాలలో పూర్వ విద్యార్థుల సందడి



హెచ్ఎం రామకృష్ణతో పూర్వ విద్యార్థులు

చీడికాడ, జూన్ 9 : మండలంలోని తురువోలు హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థులు సందడి చేశారు. 2009- 2010 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న వీరంతా పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపారాల నిమిత్తం స్థిరపడిన సదరు బ్యాచ్ చెందిన వారు చేరుకోవడంతో కోలాహల వాతావణం నెలకొంది. తొలుత ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు పది వేలు విలువైన టేబుల్ గ్లాస్‌ను బహూకరించారు. ఈ ఏడాది ఆరో తరగతిలో చేరే విద్యార్థులకు ఆర్థిక సహా యం అందించేందుకు నిర్ణయించుకున్నారు. మధ్యాహ్నం భోజనాల అనంతరం సరదాగా గడిపారు.



మధ్యాహ్నం నిర్మానుష్యంగా ఉన్న కృష్ణాదేవిపేట రహదారి

భానుడి భగభగలు

కె.కోటపాడు/కృష్ణాదేవిపేట, జూన్ 9 : గత రెండు మూడు రోజుల పాటు శాంతించిన భానుడు ఆదివారం మళ్లీ ఉగ్రరూపం చూపాడు. ఉదయం నుంచి సాయంత్ర నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత కొనసాగింది. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరయ్యారు. గతంలో మృగశిర కార్తె ఆరంభం నుంచి ఎండలు క్రమేపీ తగ్గుతూ చల్లని వాతావరణం ఏర్పడేది. అయితే ఈ ఏడాది అందుకు భిన్నమైన పరిస్థితి ఏర్పడడంతో జనం అల్లాడుతున్నారు. ఎండ ధాటికి మధ్యాహ్నం పన్నెండు గంటల నుంచి మూడు గంటల వరకు నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని చాలా చోట్ల రోడ్లు బోసిపోయి కనిపించాయి.



బోసిపోయి కనిపిస్తున్న కె.కోటపాడు మూడు రోడ్ల కూడలి

'ప్లాస్టిక్ నిషేధానికి వాకర్స్ క్లబ్ కృషి'



మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షుడు వరహాలనాయుడు

నర్సీపట్నం, జూన్ 9 : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు అడిగర్ల వరహాలనాయుడు తెలిపారు. ఇక్కడి ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం వాకర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 15తో వాకర్స్ క్లబ్ ఆవిర్భవించి పదేళ్లు పూర్తికానుందన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ, క్రీడా పోటీలు వంటివి నిర్వహించనున్నట్టు చెప్పారు. తొలుత రామోజీరావు మృతికి మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఉపాధ్యక్షుడు కామిరెడ్డి సత్యనారాయణ, కార్యదర్శి ఎంఎస్ ప్రసాద్, ట్రెజరర్ పాలిమార్ రాజేశ్వరి, సంయుక్త కార్యదర్శి మురళి, చక్రధరుడు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట కళాశాలలో ఇంటర్ అడ్మిషన్లు



కె.శ్రీహరి, ప్రిన్సిపాల్

కృష్ణాదేవిపేట, జూన్ 9 : ఇక్కడి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్టు ప్రిన్సిపాల్ కె.శ్రీహరి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు. కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. పూర్తిలో సౌకర్యాలతో పాటు అధ్యాపకులు ఉన్నం దున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

నర్సీపట్నం మునిసిపాలిటీలో టీడీపీకే జైకొట్టిన ఓటర్లు

నర్సీపట్నం అర్బన్, జూన్ 9 : సార్వత్రి ఎన్నికల్లో నర్సీపట్నం మునిసిపాలిటీలోనూ టీడీపీయే మెజార్టీ సాధించింది. ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేసిన అయ్యన్నపాత్రుడికే ప్రజలు ఆశీర్వదించారు. ఇక్కడ 8,792 ఓట్లు మెజారిటీని అయ్యన్న సాధించడం విశేషం. మొత్తం 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 50కేంద్రాల్లో టీడీపీ అత్యధిక ఓట్లు సాధించింది. పోలింగ్ కేంద్రాలవారీగా పోలైన ఓట్ల వివరాలివి. పోలింగ్ కేంద్రం 138లో టీడీపీకి 560 వైసీపీకి 229, 139లో టీడీపీకి 519 వైసీపీకి 343, 140లో టీడీపీకి 228 వైసీపీకి 391, 141లో టీడీపీకి 436 వైసీపీకి 257, 142లో టీడీపీకి 442 వైసీపీకి 212, 143లో టీడీపీకి 267 వైసీపీకి 152, 144లో టీడీపీకి 310 వైసీపీకి 156, 145లో టీడీపీకి 398 వైసీపీకి 264, 146లో టీడీపీకి 234, వైసీపీకి 427, 147లో టీడీపీకి 238, వైసీపీకి 288, 148లో టీడీపీకి 269, వైసీపీకి 324, 149లో టీడీపీకి 293, వైసీపీకి 196, 150లో టీడీపీకి 521, వైసీపీకి 339, 151లో టీడీపీకి 400, వైసీపీకి 268, 152లో టీడీపీకి 321, వైసీపీకి 172, 153లో టీడీపీకి 293, వైసీపీకి 254, 154లోటీడీపీకి 597, వైసీపీకి 262, 155లోటీడీపీకి 546, వైసీపీకి 173, 156లో టీడీపీకి 570, వైసీపీకి 196, 157లో టీడీపీకి 443, వైసీపీకి 206, 158లో టీడీపీకి 513, వైసీపీకి 178, 159లో టీడీపీకి 451, వైసీపీకి 201, 160లో టీడీపీకి 374, వైసీపీకి 221, 161లో టీడీపీకి 592, వైసీపీకి 333, 162లో టీడీపీకి 493, వైసీపీకి 192, 163లో టీడీపీకి 323, వైసీపీకి 276, 164లో టీడీపీకి 316, వైసీపీకి 251, 165లో టీడీపీకి 385, వైసీపీకి 282, 166లో టీడీపీకి 723, వైసీపీకి 380, 167లో టీడీపీ 658, వైసీపీకి 355, 168లో టీడీపీకి 232, వైసీపీకి 223, 169లో టీడీపీకి 451, వైసీపీకి 256, 170లో టీడీపీకి 350, వైసీపీకి 200, 171లో టీడీపీకి 368, వైసీపీకి 356, 172లో టీడీపీకి 494, వైసీపీకి 340, 173లో టీడీపీకి 297, వైసీపీకి 194, 174లో టీడీపీ 432, వైసీపీ 270, 175లో టీడీపీ 596, వైసీపీ 198, 176లో 449, వైసీపీకి 386, 177లో 446, వైసీపీకి 262, 178లో టీడీపీ 380, వైసీపీ 244, 179లో టీడీపీకి 581, వైసీపీకి 257, 180లో టీడీపీకి 549, వైసీపీకి 208, 193లో టీడీపీకి 373, వైసీపీకి 231, 194లో టీడీపీకి 322, వైసీపీకి 236, 195లో టీడీపీకి 377, వైసీపీకి 282, 196లో వైసీపీకి 375, వైసీపీకి 209, 197లో టీడీపీ 465, వైసీపీకి 338, 198లో టీడీపీ 527, వైసీపీ 344, 199లో టీడీపీకి 295, వైసీపీ 333, 200లో టీడీపీకి 303, వైసీపీకి 231, 201లో టీడీపీ 297, వైసీపీకి 180, 202లో టీడీపీకి 510, వైసీపీకి 345, 203లో టీడీపీకి 311, వైసీపీ 305 ఓట్లు పడ్డాయి.

మాడుగుల మండలంలో సైకిల్‌కే పట్టం

దేవరాపల్లి, జూన్ 9 : సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సొంత మండలం దేవరాపల్లిలోనూ టీడీపీ మెజార్టీ సాధించడం విశేషం. మండల వ్యాప్తంగా 5903 ఓట్లు సైకిల్‌కు మెజార్టీ వచ్చింది. గర్సింగి, తారువ, తామరబ్బ పంచాయతీల ప్రజలు వైసీపీకి మెజార్టీ ఇవ్వగా, మిగతా అన్ని పంచాయతీల్లో టీడీపీకే పట్టం కట్టారు. ముత్యాలనాయుడు గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ప్పటికీ, అతని కుమార్తె అనురాధ అసెంబ్లీకి పోటీలో ఉన్నప్పటికీ మండల ప్రజలు టీడీపీ వైపే మొగ్గు చూపారు. గ్రామాల వారీగా ఆయా పార్టీలకు వచ్చిన ఓట్ల వివరాలు వాకపల్లిలో టీడీపీకి 910 వైసీపీ 355, గర్సింగి టీడీపీ 724 వైసీపీ 751, తెనుగుపూడి టీడీపీ 734 వైసీపీ 458, రైవాడ టీడీపీ 958 వైసీపీ 740 ఓట్లు వచ్చాయి. దేవరాపల్లి టీడీపీ 3854 వైసీపీ 1817, కాశీపురం టీడీపీ 877 వైసీపీ 728, చిననందిపల్లి టీడీపీ 604 వైసీపీ 303, పెదనందిపల్లి టీడీపీ 967 వైసీపీ 646, నాగయ్యపేట టీడీపీ 907 వైసీపీ 641, వెంకటరాజపురం టీడీపీ 519 వైసీపీ 373, తారువ టీడీపీ 250 వైసీపీ 672, బూడి ముత్యాలనాయుడు స్వగ్రామం మారేపల్లి టీడీపీ 756 వైసీపీ 430, వాలాబు గిరిజన పంచాయతీ టీడీపీ 332 వైసీపీ 330, తామరబ్బ గిరిజన పంచాయతీ టీడీపీ 744, వైసీపీ 862, ఎం.అలమండ టీడీపీ 968, వైసీపీ786, ఎన్.గజపతినగరం టీడీపీ 397, వైసీపీ 271, కొత్తపెంట టీడీపీ655, వైసీపీ 466, ముల కలాపల్లి టీడీపీ 671, వైసీపీ 400, వేచలం టీడీపీ 916, మామిడిపల్లి టీడీపీ 610, వైసీపీ 535, తిమిరాం టీడీపీ 577, వైసీపీ 454, కలిగొట్ల టీడీపీ 968, వైసీపీ619, బి.కింతాడ టీడీపీ777, వైసీపీ 768, ముషిడిపల్లి టీడీపీ773, వైసీపీ762, కె.ఎం.పాలెం టీడీపీ 606, వైసీపీ 493 , ఏకొత్తపల్లి టీడీపీ 892, వైసీపీ 873, వచ్చాయి.

కె.కోటపాడులో టీడీపీకి 8604 మెజారిటీ

కె.కోటపాడు, జూన్ 9: టీడీపీకి కంచుకోటగా మరోసారి మాడుగుల నియోజకవర్గం నిరూపించుకుంది. గత ఎన్నికల్లో వైసీపీని ఆదరించినప్పటికీ, ఈసారి ఇక్కడి ప్రజలు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బండారు సత్యానారాయణమూర్తికి పట్టం కట్టారు. కె.కోటపాడు మండలంలో 8604 ఓట్ల మెజారిటీ సైకిల్‌కు రావడం విశేషం. మొత్తం 62 పోలింగ్ కేంద్రాల్లో 54 చోట్ల టీడీపీ, ఎనిమిది కేంద్రాల్లో వైసీపీ అభ్యర్థులు మెజారిటీ సాధించారు. బూత్‌ల వారీగా అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి. 174వ బూత్ పింద్రంగిలో వైసీపీకి 355 ఓట్లు రాగా టీడీపీకి 518 ఓట్లు వచ్చాయి. 175లంకివన్నెపాలెంలో వైసీపీకి 280 ఓట్లు రాగా, టీడీపీకి 361 ఓట్లు, 176 దీక్షితుల అగ్రహారంలోలో వైసీపీకి 265. ఓట్లు రాగా టీడీపీకి 313 ఓట్లు, 177 కొరువాడలో వైసీపీకి 483 ఓట్లు రాగా టీడీపీకి 485 వచ్చాయి. 178 కొరువాడ జగన్నాథపురం లో వైసీపీకి 342 ఓట్లు రాగా టీడీపీకి 376, 179 గవరపాలెంలో వైసీపీకి 460 ఓట్లు రాగా టీడీపీకి 378, 180 పోతనవలస అగ్రహారంలో వైసీపీకి 316 ఓట్లు టీడీపీకి 325 ఓట్లు, 181వారాడలో వైసీపీకి 247 టీడీపీకి 223, 182 వారాడలో వైసీపీకి 301 ఓట్లు రాగా టీడీపీకి 202 వచ్చాయి, 183 వారాడలో వైసీపీకి 175 ఓట్లు రాగా టీడీపీకి 153 ఓట్లు, 184 వారాడ సంతపాలెంలో వైసీపీకి 236 ఓట్లు రాగా టీడీపీకి 375 ఓట్లు, 185 వారాడ సంతపాలెంలో వైసీపీకి 240 ఓట్లు రాగా టీడీపీకి 389 వచ్చాయి, 186 ఆర్‌వై అగ్రహారం పోలింగ్‌బూత్‌లో వైసీపీకి 209 ఓట్లు రాగా టీడీపీకి 265 వచ్చాయి, 187ఆర్‌వై అగ్రహారం పోలింగ్‌బూత్‌లో వైసీపీకి 204 ఓట్లు రాగా టీడీపీకి 305, 188 దాలివలసలో వైసీపీకి 157 ఓట్లు రాగా టీడీపీకి 495, 189 దాలివలసలో వైసీపీకి 238 ఓట్లు రాగా టీడీపీకి 419 వచ్చాయి, 190 సింగన్నదొరపాలెం పోలింగ్‌బూత్‌లో వైసీపీకి 497 ఓట్లు రాగా టీడీపీకి 424 ఓట్లు, 191 సింగన్నదొరపాలెం పోలింగ్‌బూత్‌లో వైసీపీకి 211 ఓట్లు రాగా టీడీపీకి 560 ఓట్లు, 192 సూరెడ్డిపాలెం పోలింగ్ బూత్‌లో వైసీపీకి 427 ఓట్లు రాగా టీడీపీకి 350 ఓట్లు, 193 అలమండ కోడూరు పోలింగ్‌బూత్‌లో వైసీపీకి 314 ఓట్లు రాగా టీడీపీకి 534 ఓట్లు, 194 అలమండ కోడూరు పోలింగ్‌బూత్‌లో వైసీపీకి 176 ఓట్లు రాగా టీడీపీకి 292 ఓట్లు, 195 అలమండ కోడూరులో వైసీపీకి 141 ఓట్లు రాగా టీడీపీకి 194 ఓట్లు, 196 పాడుగుపాలెం పోలింగ్‌బూత్‌లో వైసీపీకి 319 ఓట్లు రాగా టీడీపీకి 491 వచ్చాయి. 197 అలమండ భీమవరంలో వైసీపీకి 242 ఓట్లు రాగా టీడీపీకి 372, 198 మేడిచర్లలో వైసీపీకి 169 ఓట్లు రాగా టీడీపీకి 416 ఓట్లు, 199 మేడిచర్ల లో వైసీపీకి 156 ఓట్లు రాగా టీడీపీకి 354, 200 కె.కోటపాడులో వైసీపీకి 198 ఓట్లు రాగా టీడీపీకి 343, 201 కె.కోటపాడులో వైసీపీకి 232 ఓట్లు రాగా టీడీపీకి 366 , 202 కె.కోటపాడులో వైసీపీకి 88 ఓట్లు రాగా టీడీపీకి 168 ఓట్లు, 203 కె.కోటపాడులో వైసీపీకి 312 ఓట్లు రాగా టీడీపీకి 450 ఓట్లు, 204 కె.కోటపాడులో వైసీపీకి 194 ఓట్లు రాగా టీడీపీకి 253 ఓట్లు, 205 కె.కోటపాడులో వైసీపీకి 176 ఓట్లు రాగా టీడీపీకి 223 ఓట్లు, 206 కింతాడలో వైసీపీకి 209 ఓట్లు రాగా టీడీపీకి 474, 207 జోగన్నపాలెంలో వైసీపీకి 253 ఓట్లు రాగా టీడీపీకి 348 ఓట్లు వచ్చాయి. 208 గొల్లలపాలెంలో వైసీపీకి 435 ఓట్లు రాగా టీడీపీకి 437, 209 రామచంద్రపురంలో వైసీపీకి 244 ఓట్లు రాగా టీడీపీకి 475, 210 పాతవలసలో వైసీపీకి 237 ఓట్లు రాగా టీడీపీకి 567 ఓట్లు, 211 మర్రివలసలో వైసీపీకి 355 ఓట్లు రాగా టీడీపీకి 495 ఓట్లు వచ్చాయి. అలాగే, 212 (శృంగవరంలో వైసీపీకి 242 ఓట్లు రాగా టీడీపీకి 456 ఓట్లు, 213 కింతాడసంతపాలెంలో వైసీపీకి 309 ఓట్లు టీడీపీకి 512 వచ్చాయి, 214 కె.అగ్రహారం లో వైసీపీకి 198 ఓట్లు రాగా టీడీపీకి 349, 215 గొండుపాలెంలో వైసీపీకి 278 ఓట్లు రాగా టీడీపీకి 411ఓట్లు, 216గొండుపాలెంలో వైసీపీకి 202 ఓట్లు రాగా టీడీపీకి 394 వచ్చాయి. 217 గొండుపాలెంలో వైసీపీకి 171 ఓట్లు రాగా టీడీపీకి 451 పోలయ్యాయి. 218 రొంగలినాయుడుపాలెంలో వైసీపీకి 317 ఓట్లు రాగా, టీడీపీకి 395, 219రొంగలినాయుడుపాలెంలో వైసీపీకి 224 ఓట్లు రాగా టీడీపీకి 424 వచ్చాయి. 220 పైడంపేటలో వైసీపీకి 283 ఓట్లు రాగా టీడీపీకి 417, 221 చౌడువాడలో వైసీపీకి 313 ఓట్లు రాగా టీడీపీకి 515 వచ్చాయి. 222 చౌడువాడలో వైసీపీకి 297 ఓట్లు రాగా టీడీపీకి 458 ఓట్లు, 223 చౌడువాడలో వైసీపీకి 260 ఓట్లు రాగా టీడీపీకి 540 ఓట్లు, 224చౌడువాడలో వైసీపీకి 210 ఓట్లు రాగా టీడీపీకి 588 ఓట్లు, 225 చౌడువాడలో వైసీపీకి 213 ఓట్లు రాగా టీడీపీకి 266 ఓట్లు, 226 పాచివన్నెపాలెంలో వైసీపీకి 338 ఓట్లు రాగా టీడీపీకి 129 , 227 చౌడువాడలో వైసీపీకి 253 ఓట్లు రాగా టీడీపీకి 489 ఓట్లు, 228 గుల్లేపల్లిలో వైసీపీకి 382 ఓట్లు రాగా టీడీపీకి 536 ఓట్లు వచ్చాయి. 229 గుల్లేపల్లిలో వైసీపీకి 282 ఓట్లు రాగా టీడీపీకి 580, 230ఆర్లిలో వైసీపీకి 168 ఓట్లు రాగా టీడీపీకి 368 ఓట్లు, 231ఆర్లిలో వైసీపీకి 257 ఓట్లు రాగా టీడీపీకి 300 ఓట్లు, 232చంద్రయ్యపేటలో వైసీపీకి 177 ఓట్లు రాగా టీడీపీకి 495 ఓట్లు, 233సూదివలసలో వైసీపీకి 308 ఓట్లు రాగా టీడీపీకి 270 ఓట్లు, 234 సూదివలసలో వైసీపీకి 204 ఓట్లు టీడీపీకి 320 ఓట్లు, 235 గొట్లంలో వైసీపీకి 262 ఓట్లు రాగా టీడీపీకి 444 ఓట్లు పోలయ్యాయి.

క్రైం... crime news

లిఫ్ట్ ఇచ్చి విచక్షణారహితంగా దాడి

- ఓ వ్యక్తిపై ఇద్దరు ఆగంతకులు దశ్చర్య
- రూ.ఐదు వేల నగదు దోపిడీ
- సెల్‌ఫోన్ ఇవ్వనని నిరాకరించడంతో చాకుతో గాయాలు
- దేవరాపల్లి శివారులో ఘటన


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు శ్రీను

దేవరాపల్లి, జూన్ 9: నడిచి వస్తున్న వ్యక్తికి లిఫ్ట్ ఇస్తామని చెప్పి ద్విచక్ర వాహనం ఎక్కించుకున్న ఇద్దరు ఆగంతకులు, అతనిని విచక్షణా రహితంగా గాయపర్చి నగదు, సెల్ ఫోన్‌తో ఉడాయించిన సంఘటన ఆదివారం వేకువజామున దేవరాపల్లిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ డి.నాగేంద్ర తెలిపిన వివరాలివి.

విజయనగరం జిల్లా ఎస్.కోట మండలం వెంకటరమణ పేటకు చెందిన జువ్వాది శ్రీను విశాఖ నుంచి దేవరాపల్లిలోని తన అత్తవారింటికి శనివారం రాత్రి బయల్దేరాడు. కొత్తవలస వరకు బస్సులో వచ్చాడు. ఆ తరువాత వావిలపాడు జంక్షన్‌కు క్వారీ లారీపై చేరుకున్నాడు. అక్కడి నుంచి ఏ వాహనం దొరక్కపోవడంతో నడుచుకుంటూ వస్తున్నాడు. మార్గ మధ్యలో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై దేవరాపల్లి వైపు వస్తుండగా వారిని ఆపాడు. తనను దేవరాపల్లి వరకు తీసుకు వెళ్లాలని కోరాడు. సదరు యువకులు అతనిని ద్విచక్ర వాహనంపై ఎక్కించికుని దేవరాపల్లిలో దించకుండా గ్రామం దాటిన తరువాత శారదానది వంతెన మీద నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకు వచ్చి దించారు. అక్కడ అతని జేబులోని పర్సు, సెల్ ఫోన్ ఇవ్వాలన్నారు. ఇవ్వకుంటే హతమార్చుతామని బెదిరించారు. దీంతో చేసేది లేక శ్రీను ఐదు వేల రూపాయల నగదు ఉన్న పర్సును వారికి ఇచ్చాడు. సెల్ ఫోన్ ఇవ్వడానికి నిరాకరించడంతో సదరు ఆగంతకులు రెచ్చిపోయారు. తమ వద్దనున్న చాకుతో విచక్షణా రహితంగా దాడిచేయడంతో శ్రీనుకు చేతి వేళ్లు, తలతో పాటు ఛాతిపైన గాయాలయ్యాయి. చివరకు చేసేది లేక సెల్‌ఫోన్ వారికి ఇచ్చేసి అక్కడి నుంచి పరుగు తీయగా, వారు అతనిని వెంబడించారు. సమీపంలోని ఇటుక బట్టీల వద్దకు చేరుకొని కేకలు వేయడంతో ఆగంతకులు పరారయ్యారు. గాయపడిన శ్రీనును దేవరాపల్లి పీహెచ్‌సీకి తరలించగా, ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కె.కోటపాడు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

దారుణంగా ఇందేశమ్మ ఘాట్‌రోడ్డు

- రోడ్డంతా గతుకుల మయం..
- ఆందోళనలో వాహనదారులు


గోతులుగా మారిన ఇందేశమ్మఘాట్ రోడ్డు

కోటవురట్ల, జూన్ 9: మండలంలోని ఇందేశమ్మ ఘాట్ రోడ్డు దారుణంగా తయారైంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డు గురించి అసలు పట్టించుకోలేదు. రోడ్డుపై గుంతలు కూడా పూడ్చలేదని వాహనదారులు విమర్శిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇందేశమ్మ ఘాట్‌రోడ్డు అడుగుకో గుంత ఏర్పడి నరకానికి నకళ్లుగా మారింది. ఎక్కడ గుంత ఉందో.. ఎటు నుంచి వెళ్లాల్లో తెలియక వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కొన్ని పర్యాయాలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆర్టీసీ బస్సులు, ఆటోల డ్రైవర్లు గోతుల నుంచి వాహనాలను తప్పించేందుకు నానా యాతన పడుతున్నారు. ఈ రోడ్డు ప్రయాణం ప్రమాదకరంగా మారడంతో వాహన చోదకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. పైగా ఈ రోడ్డు అధిక గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఎక్కువమంది ద్విచక్రవాహనాలు, ఆటోలపై ఆధారపడుతున్నారు. ఏ మాత్రం ఆదమరిస్తే గుంతల్లో బోల్తా పడే ప్రమాదం ఉంది. ఈ రోడ్డు రామచంద్రపురం నుంచి అడ్డురోడ్డు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు మరీ దారుణంగా ఉంది. కొత్త ప్రభుత్వంలో అయినా రోడ్ల పరిస్థితి బాగు పడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


దార్లపూడికి సమీపంలో అధ్వానంగా తయారైన రోడ్డు

అప్పన్నకు స్వర్ణ పుష్పార్చన



సింహాచలం, జూన్ 9 : వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవల్లో భాగంగా ఆదివారం స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని భూదేవి, నీలాదేవి సహా ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. ఏఈఓ ఆనందకుమార్ సమక్షంలో పద్మనిధి నుంచి స్వర్ణ పుష్పాలు తీసిన ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు భక్తులతో స్పృశింపజేసి బేడా మండప ప్రదక్షిణ చేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి విశ్వక్సేనారాధన పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు.అనంతరం నృసింహ అష్టోత్తర శతనామావళి పఠిస్తూ ప్రతి నామానికి ఒకటి చొప్పున స్వర్ణ పుష్పాలతో పూజ చేశారు.తరువాత అదే వేదికపై నిత్య కల్యాణం నిర్వహించారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

కొండలపై అక్రమార్కుల కన్ను!

విలువైన చెట్లు నరికేసి కలప తరలింపు

- కరక, నల్ల, పెడిమి కొండలపై నిత్యం ఇదే తంతు
- పట్టించుకోని అటవీ శాఖ అధికారులు
- పోడు వ్యవసాయం పేరుతో మరింత ఇష్టారాజ్యం


మాధవనగరం వద్ద కరక కొండపై చెట్లు నరికి పోడు వ్యవసాయం చేస్తున్న దృశ్యం


చెట్టు నరకగా మిగిలిన మోడు


కొండపై కరువవుతున్న పచ్చదనం

నాతవరం, జూన్ 9: అటవీ శాఖ నిర్లక్ష్యం పలువురు అక్రమార్కులకు బాగా కలిసి వస్తోంది. వీరి ఆట కట్టించాల్సిన అధికారులు మౌనముద్ర దాల్చుతుండడంతో ఒకరిని చూసి.. ఒకరు అన్నచందాన తయారవుతున్నారు. నాతవరం మండలంలో కరకకొండ, నల్లకొండ, పెడిమికొండలు ఉన్నాయి. వీటిపై పలువురి కన్నపడింది. విలువైన చెట్లను నరికేస్తున్నారు. ఆ కలపను విక్రయించుకుని తర్వాత ఆ ప్రాంతంతో పోడు వ్యవసాయం చేస్తున్నారు. ఈ తంతు కళ్లెదుట సాగుతున్నా అటవీశాఖ అధికారుల్లో కనీస చలనం లేకపోతోందని పలువురు విమర్శిస్తున్నారు. మాధవనగరం వద్ద కరక కొండ వెదురు, తంగిడి, మామిడి, తెల్ల, అల్లు తదితర చెట్లతో కీకారణ్యంగా ఉండేది. అలాగే సరుగుడు రిజర్వు ఫారెస్టు పరిధిలోని కొండలపై కూడా విలువైన చెట్లు ఉండేవి. వీటి వల్ల జంతువులకు సంరక్షణగా ఉండేది. అయితే ఇటీవల కాలం నుంచి కరక కొండపై తంగిడి, వెదురు తదితర విలువైన చెట్లను నరికి తరలించుకుపోతున్నారు. అయినప్పటికీ అటవీ శాఖ నాతవరం మండల అధికారులు నీమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరుగుడు రిజర్వు ఫారెస్టు, వెదురుపల్లి బీట్‌లో పనిచేసే అటవీశాఖ అధికారులు సక్రమంగా విధులకు హాజరు కాకుండా, స్థానికంగా ఉండే ఓ వ్యక్తికి కలప తరలిపోకుండా బాధ్యతలు అప్పగించారని ప్రచారంలో ఉంది. దీంతో ఈ ప్రాంత అడవిలో యథేచ్ఛగా కలప తరలించుకు పోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరక కొండ, పెడిమికొండ, సరుగుడు రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉండే కొండలపై విలువైన చెట్లతో దట్టంగా అడవులు ఉండడంతో వన్యప్రాణులకు సంరక్షణగా ఉండేదని, కానీ గత కొన్నాళ్లుగా విలువైన చెట్లను కొండలపై పట్టపగలే పోడు వ్యవసాయం పేరుతో నరికి తరలించుకుని పోతున్నారని అంటున్నారు. ఇంత బహిరంగంగా ఈ తంతు సాగుతుంటే సదరు అధికారులు ఏం చేస్తున్నారని స్థానికంగా ఉండే గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రిజర్వు ఫారెస్టు పరిధిలో కొండలపై ఉండే చెట్ల సంరక్షణకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతున్నారు.

దళితుల సమగ్రాభివృద్ధికి కృషి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు


తాతయ్యబాబును కలిసిన దళిత సంఘాల నాయకులు

బుచ్చెయ్యపేట, జూన్ 9: దళితుల సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి జిల్లాలో టీడీపీ క్లీన్ స్వీప్ చేసిన నేపథ్యంలో ఆదివారం వడ్డాదిలో ఆయనను పలు దళిత సంఘాల నాయకులు కలిసి పూలమాలలు, శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ యువజన విభాగం అధ్యక్షుడు బూసి కోటి, ప్రతినిధులు మరువాడ ఈశ్వరరావు, వంకర రాజుబాబు, గాదిరాయి ఎంపీటీసీ సభ్యుడు భీమేష్‌లు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో దళితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాపోయారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దళితులు అభ్యున్నతి సాధించగా, వైసీపీ పాలనలో అన్నివిధాలా దెబ్బతిన్నామన్నారు. ఇకపై దళితుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై తాతయ్యబాబు మాట్లాడుతూ దళిత బాంధవుడు చంద్రబాబునాయుడు అని, మ్యానిఫెస్టో మేరకు దళితుల సంక్షేమానికి ఆయన పాటుపడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘాల ప్రతినిధులు త్రివేణి, మోహన్, గుమ్మాలమ్మతల్లి, లోవరాజు, సాగర్, శ్రీను, బి.రామారావు, చోడవరం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజబాబు, నడుపూరు దేవుడు, జె.రాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో రెండు ఆలయాల చైర్మన్లు రాజీనామా


చైర్మన్ల పదవులకు రాజీనామా చేస్తున్న దొరబాబు, నానాజీ

రావికమతం, జూన్ 9: మండలంలోని కొత్తకోటలో రెండు ఆలయాలకు చెందిన పాలక మండళ్ల చైర్మన్లు ఆదివారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన రాజరాజేశ్వరి, రాజలింగేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గుమ్ముడు దొరబాబు, కేశవస్వామి ఆలయ చైర్మన్ పెనుగొండ నానాజీలు తమ పదవులను వీడారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమిపాలు కావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వీరు ఈ రెండు ఆలయాలకు పాలక మండలి చైర్మన్లుగా తాజా మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆశీస్సులతో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల్లో సదరు పార్టీ ఓడిపోయి టీడీపీ కూటమి అధికారంలో రావడంతో రాజీనామా నిర్ణయం తీసుకుని, సదరు పత్రాలను దేవదాయ శాఖ అధికారులకు అందజేశారు. తమ హయాంలో ఈ ఆలయాల అభివృద్ధికి కృషిచేసినట్టు వారు వివరించారు.

రామ్మోహన్‌నాయుడుకు కేంద్ర మంత్రి పదవి దక్కడంపై సంబరాలు

- పరవాడ, వెన్నెలపాలెంలో కేక్‌లు కట్ చేసిన కూటమి శ్రేణులు


పరవాడ సంతబయలు వద్ద కేకు కట్ చేస్తున్న మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, కూటమి శ్రేణులు

పరవాడ, జూన్ 9 : శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు కేంద్ర మంత్రి పదవి దక్కడం పట్ల మండల వ్యాప్తంగా టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. దీనిలో భాగంగా ఆదివారం రాత్రి పరవాడ సంతబయలు వద్ద కూటమి శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు కట్ చేసి, పంపిణీ చేశారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. తొలుత సంతబయలు వద్ద గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, టీడీపీ నాయకులు అట్టా సన్యాసిఅప్పారావు, పైలా చినఅక్కునాయుడు, ఇందల కొండలరావు, బొండా సన్నిదేముడు, పైలా బుజ్జి, గొర్లి శ్రీనివాస్, కరణం అప్పారావు, గండి లక్ష్మి, కూండ్రపు సోమునాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్వగ్రామం వెన్నెలపాలెంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చారు. చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పైలా రథాల సన్యాసిరావు, లోకిరెడ్డి అబి సన్యాసినాయుడు, బోజంకి నాయుడు, గొంప మారునాయుడు, బండారు సతీష్, పైలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలని నేవీ బాధిత రైతుల ర్యాలీ


పెదకలవలాపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నేవీ బాధిత రైతులు

రాంబిల్లి, జూన్ 9 : మండలంలోని పెదకవలాపల్లిలో ఆదివారం నేవీ బాధిత రైతులు ఉపాధి కల్పించి ఆదుకోవాలని ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని రామాలయం నుంచి సచివాలయం వరకు అధిక సంఖ్యలో రైతులు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ మాజీ సభ్యులు రావి దేముళ్లు మాట్లాడుతూ తమ గ్రామం చుట్టూ నేవీ వారు డీఆర్‌డీవో వారి ద్వారా ప్రహరీ నిర్మాణం చేపట్టడం ద్వారా ఉపాధి కోల్పోయామని, అన్నివిధాల నష్టపోయామన్నారు. గ్రామాన్ని ఆనుకొని ఉన్నవారికి కొండే జీవనాధారమని, ఈ కొండ మీదే పశువులు, మేకలు మేపుకొని జీవనం సాగించేవారమన్నారు. తమకు ఉపాధి కల్పించాలని, గ్రామ రైతులకు న్యాయం జరిగేంతవరకు శాంతియుతంగా నిరసన చేస్తూనే ఉంటామని దేముళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇళ్లు కేటాయించాలని రైతుల ఆందోళన


నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

విశాఖపట్నం , జూన్ 9 : తమ వద్ద భూములు తీసుకుని, ఇళ్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు అన్యాయం చేస్తుందని బక్కన్నపాలెం, కొమ్మాది, రేవళ్లపాలెం గ్రామాల రైతులు ఆదివారం ఆందోళన చేపట్టారు. 2014లో వచ్చిన హుద్‌హుద్ తుపాను బాధితుల కోసం సినిమా పరిశ్రమ ఆధ్వర్యంలో ఆరో వార్డులోని నవోదయ విద్యాలయం వెనుక ఇళ్లు నిర్మించారు. అందుకు అవసరమైన స్థలాన్ని ఆయా గ్రామాల రైతుల నుంచి సేకరించారు. ఆ సమయంలో రైతులు తమకు కూడా ఇళ్లు కేటాయించాలని అధికారులను, నాయకులను కోరారు. ఈ నేపథ్యంలో ఆదివారం కొంతమంది ఆ ఇళ్లను తమకు కేటాయించారని వాటిలో దిగడానికి అక్కడికి చేరుకోవడంతో భూములు కోల్పోయిన రైతులు అక్కడికి చేరుకుని వారిని అడ్డగించి, గేట్లుకు తాళాలు వేశారు. దీంతో రైతులకు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విష యం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో హౌసింగ్ ఈఈ విజయలక్ష్మి పీఎం పాలెం పోలీసులతో కలిసి అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఈఈ మాట్లాడుతూ బయట వారికి 151 ఇళ్లు కేటాయించామని, ఇంకా 150 ఇళ్లు ఉన్నాయని చెప్పారు. వాటిని రైతులకు ఇస్తామని నచ్చజెప్పారు. రైతులు మాట్లాడుతూ ఇప్పటికే చాలాసార్లు మోసపోయామని, ఈసారి తమకు ఇళ్లు ఇచ్చే వరకూ కదిలేది లేదని స్పష్టం చేశారు. సమస్యను ఉన్నతాధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఈఈ చెప్పడంతో పీఎం పాలెం సీఐ రామకృష్ణ సమక్షంలో తాళాలు తీసుకుని అప్పటివరకు ఎవరినీ ఇళ్లల్లోకి అనుమతించమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు పోతిన ఎల్లంనాయుడు, నాగోతి వెంకట్రావు, బంక పోతురాజు, సీపీఎం నాయకులు డి. అప్పలరాజు, ఎం. రమణ తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికను దర్శించుకున్న భక్తులు


అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

అనకాపల్లి టౌన్, జూన్ 9: స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. తెల్లవారు జామున ఆరు గంటలకు ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం భక్తులకు దర్శనం కల్పించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణతోపాటు పరిసర తోటల్లో భక్తులు కుటుంబ సమేతంగా వంటలు వండుకుని అమ్మవారికి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఈవో బండారు ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పట్టణ పోలీసులు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు ఆలయ మార్గాల్లో బందోబస్తు నిర్వహించారు. ఇదిలా ఉండగా ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయబోతున్న నరేంద్రమోదీకి ఆశీస్సులు లభించాలని కోరుతూ బీజేపీ జిల్లా కార్యదర్శి ఎ. నాగమణి, మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి సంతోషికుమారి, రాజాన దేవి, కనకమహలక్ష్మి నూకాంబిక అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

'బండారు'కు అభినందనల వెల్లువ


బండారుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న డీఎస్పీ కేవీ సత్యనారాయణ తదితరులు

పరవాడ, జూన్ 9: మాడుగుల ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారు సత్యనారాయణమూర్తిని పరవాడ డీఎస్పీ కేవీ సత్యనారాయణ, పలువురు సీఐలు ఆదివారం వెన్నెలపాలెంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బండారుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీఐలు బాల సూర్యారావు, పెదిరెడ్ల ఈశ్వరరావు, పిన్నింటి వెంకటరమణ, కె.పైడపునాయుడు, పి.పైడపునాయుడు, ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

- బ్రాండిక్స్ ఇండియా ప్రతినిధి దొరస్వామి


దివ్యాంగునికి కళ్లజోడు అందజేస్తున్న బ్రాండిక్స్ ఇండియా ప్రతినిధి దొరస్వామి

అచ్యుతాపురం రూరల్, జూన్ 9: సామాజిక ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని బ్రాండిక్స్ ఇండియా ప్రతినిధి దొరస్వామి తెలిపారు. కంపెనీలో నిర్వహిస్తున్న 127వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ శిబిరానికి 450 మంది హాజరు కాగా.. 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 287 మందికి ఉచితంగా కంటి అద్దాలను అందించగా.. 110 మందికి మందులను అందించారు. 40 మందికి కేటరాక్ట్ ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేశారు. వచ్చిన రోగులకు ఫలహారాలు, భోజనం, మజ్జిగ వంటివి ఏర్పాటు చేశారు. రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు అందజేయనున్నట్టు చెప్పారు.

మోదకొండమ్మకు సారె సమర్పణ

మాడుగుల, జూన్ 9: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత మాడుగుల మోదకొండమ్మకు ఇక్కడి జగ్గన్నచావడి, జాగని వీధికి చెందిన రెండు ప్రాంతాల భక్తులు ఆదివారం సారెను సమర్పించారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం జాతరకు నెలరోజుల ముందు అమ్మవారి పాదాలు, ఘటాలను శతకంపట్టు వద్ద కొలుదీర్చుతారు. ఇలా కొలువైన అమ్మకు అరిసెలు, లడ్డూలు, సున్నుండలు, కాజాలు, చలిమిడి, పంచదార చిలకలు వంటి వివిధ రకాల పిండి వంటలను మహిళలు ఇళ్లలో తయారు చేసి, వీటితో పాటు పసుపు కుంకుమ, చీరలు, జాకెట్లు, గాజులను సారెగా తీసుకు వచ్చి నైవేద్యంగా సమర్పించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో కోలాహల వాతావరణం నెలకొంది.

షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని సస్పెండ్ చేయాలి

- పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతా శ్రీను


పాయకరావుపేటలో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాయకరావుపేట, జూన్ 9 : పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాకేష్‌రెడ్డి, పద్మశ్రీలను పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జగతా శ్రీను మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ తరపున మండుటెండలు సైతం లెక్కచేయకుండా రాష్ట్రం అంతా తిరిగి విస్తృత ప్రచారం చేసి పార్టీకి ఊపిరి పోసిన పీసీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలపై రాకేష్‌రెడ్డి, పద్మశ్రీలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే వీరు పార్టీలో కొనసాగే అర్హత కోల్పోయారని, వీరిని తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోలవరపు అప్పలరాజు, ప్రగడ చక్రధర్, బర్రె జగన్నాథం, ప్రసాద్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ తీరానికి సందర్శకుల తాకిడి


పర్యాటకులతో కిటకిటలాడుతున్న రుషికొండ బీచ్

సాగర్‌నగర్, జూన్ 9 : రుషికొండ, సాగర్‌నగర్ బీచ్‌లతో పాటు నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో ఆదివారం కిటకిటలాడాయి. వేసవి సెలవులు కావడంతో పర్యాటక ప్రాంతాలకు సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బీచ్‌లో సముద్ర స్నానాలు చేస్తూ ఆట పాటలతో సందడిగా గడిపారు. మరికొందరు బోటు షికారు చేస్తూ ఉల్లాసంగా కనిపించారు. తీర ప్రాంతాల వైపు సందర్శకులు పోటెత్తడంతో బీచ్ రోడ్డులో విపరీతమైన రద్దీ నెలకొంది.